VAARTHA MAY 30, 2004.
LEADING TELGU DAILY NEWS MAGAZINE.
SUMMER CAMP SPECIAL COVERAGE ABOUT ' IMPORTANCE OF PUPPETRY.

వార్త ఆదివారం 30, మే 2004

వేసవి శిబిరాల్లో తోలుబొమ్మలాట

విద్యానగర్, మే 29 (ప్రభాతవార్త): తోలు బొమ్మలాట అంతరించి పోతున్న అద్భుత కళ. బొమ్మలాట ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించవచ్చని చాటిచెప్పిన కళ. పూర్వకాలంలో ఎంతో ప్రసిద్ధి పొందిన ఈ తోలు బొమ్మలాటను నేటి సాంకేతిక విప్లవం కనుమరుగు చేసింది. ఇంటర్నెట్ యుగం వీధుల్లో ప్రదర్శించే నాటకాలను ప్రస్తుత ప్రపంచానికి అందనీయకుండా చేసింది. తోలుబొమ్మలాట కేవలం ఒక ఆట మాత్రమే కాదు కథ, పాటలు, నృత్య రూపంలో భావాలను వ్యక్తీకరించే ప్రదర్శన. పదునైన సంభాషణల ద్వారా కథ, కథనాలను అర్థవంతంగా అందరికీ తెలియజెప్పడం తోలుబొమ్మలాట ప్రత్యేకత. స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటీషువారి దురాగతాలను కళ్లకు కట్టినట్లు వివరిస్తూ ప్రజలలో దేశభక్తిని పెంపొందింపజేసింది ఈ బొమ్మలాట ద్వారానే అంటే అతిశయోక్తి కాదు. అటువంటి పురాతన ఆటను నేటితరం బాలబాలికలకు నేర్పించడానికి వేసవి శిక్షణ శిబిరాలు ప్రయత్నిస్తున్నాయి. కనుమరుగవుతున్న కళను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినప్పటికీ సమ్మర్ క్యాంపులు వీటికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. బొమ్మలాట ద్వారా పిల్లలకు తెలియని అనేక విషయాలను సులభంగా అర్థం అయ్యేలా ప్రయత్నించవచ్చని విద్యానగర్‌లోని పప్పెట్రీ సంస్థ నిర్వాహకురాలు పద్మిని రంగరాజన్ చెబుతున్నారు. చిన్న చిన్న వస్తువులు, ఇంట్లోని వేస్ట్ మెటీరియల్ ద్వారా బొమ్మలు చేయడం నేర్పించి, వాటి ద్వారా ఆరోగ్య పద్ధతులను బాలలకు వివరించవచ్చు. పిల్లలను కొన్ని బృందాలుగా విభజించి తోలుబొమ్మలు రూపొందింపజేస్తున్నారు. తదుపరి రామాయణం, మహాభారతం లాంటి పురాణ ఇతిహాసాలే కాక సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను కూడా ఈ సమ్మర్ క్యాంపులు పిల్లలకు నేర్పిస్తున్నాయి. ఆంధ్రమహిళా సభలోని పప్పెట్రీ విభాగం తోలుబొమ్మలాట అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆట తీరుతెన్నులను నేర్పింది. అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నారు. వీధులలో పదాలు కట్టి పాటలు, పద్యాలతో పిల్లలనే కాదు పెద్దవారిని కూడా ఆకట్టుకుంటూ, విజ్ఞానాన్ని, వినోదాన్ని పెంపొందించే తోలుబొమ్మలాట మరింత పుష్టిగా [illegible]

తోలుబొమ్మలాటలోని కళారూపాలు